జగిత్యాల టౌన్: వయోధికులను సన్మానిస్తున్న అధికారులు

కోరుట్ల: మాస పత్రికలను ఆవిష్కరిస్తున్న ఆర్డీవో ఆనంద్‌కుమార్, సంఘం ప్రతినిధులు

వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- జిల్లా సంక్షేమాధికారి వాణిశ్రీ
- ప్రపంచ వయోధికుల వేధింపుల నివారణ అవగాహన దినోత్సవం

జగిత్యాల/జగిత్యాల టౌన్, జూన్ 15: వయో వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఆధ్వర్యంలో చట్టం పక డ్బందీగా అమలవుతున్నదని జిల్లా సంక్షే మాధికారి వాణిశ్రీ తెలిపారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాల యంలో ప్రపంచ వయోధికుల వేధింపుల నివారణ అవగాహన దినోత్సవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజన్స్ సంక్షేమ చట్టం పిలుపు మాస పత్రికను జిల్లా సంక్షేమాధికారి వాణిశ్రీ, ఆర్డీవో మధుసూ దన్ ఆవిష్కరించారు. 16 మంది విశిష్ట వయో వృద్ధులను, ఆరుగురు ఉత్తమ కూతు ళ్లను, ఆరుగురు ఉత్తమ కుమారులను సన్మా నించారు. అనంతరం జిల్లా సంక్షేమాధికారి మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో వయో వృద్ధుల కోసం భవన నిర్మాణం చేపడుతు న్నామన్నారు. డివిజన్ ట్రిబ్యునల్ చైర్మన్, ఆర్డీవో మధుసూదన్ మాట్లాడుతూ, వయో వృద్ధులను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్ర మంలో సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, జిల్లా కౌన్సెలింగ్ అధికారి హన్మంత రెడ్డి, కోశాధి కారి వెలముల ప్రకాశ్‌రావు, ఎండీ యాకూబ్, సఖీ కౌన్సిలర్ శారద, ఐసీఎస్ బ్యాంకు మేనేజర్ ఆలేఖ్య, ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు దోనూరి భూమా చారి, వివిధ సంఘాల ప్రతినిధులు రాజ్‌గో పాల్ చారి, సింగం గంగాధర్, నలువాల హన్మాండ్లు, రాంచంద్రం, భాస్కర్, జలజ, పద్మ, దేవేంద్రమ్మ, కరుణ, సీనియర్ సిటీ జన్లు, పెన్షనర్ల, వివిధ యువజన, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సీనియర్ సిటీజన్లు మార్గదర్శకులు

కోరుట్ల, జూన్ 15: సీనియర్ సిటీజన్స్ సమాజ మార్గదర్శకులని, వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత విస్మరించే వారు శిక్షార్హులని ఆర్డీవో ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో 12వ ప్రపంచ వయోధికుల వేధిం పుల నివారణ అవగాహన సదస్సు శని వారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్డీవో హాజరై సీనియర్ సిటీజన్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో సీనియర్ సిటీజన్స్ సంక్షేమ చట్టం పిలుపు మాస పత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. వయోవృద్ధుల ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ 14567 ఉందని, వారిని నిరాదరిస్తున్న, వేధిస్తున్న ఫిర్యాదులు చేయవచ్చన్నారు. వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్షతో పాటు జరిమానా విధించే వీలుందని తెలిపారు. అనంతరం పలువురు వయోవృ ద్ధులను సన్మానించారు. కార్యక్రమంలో కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివా నందం, కార్యదర్శి రాజ్ మోహన్, ఉపాధ్య క్షులు సైఫోద్దీన్, నల్ల లక్ష్మీనారాయణ, చిలుక గంగారాం, అల్లూరి బాపురెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

జీవన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధ్యాపకులు

విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

జగిత్యాల టౌన్, జూన్ 15: విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ఇంటర్ స్పాట్ వాల్యూయేషన్ సెంటర్ ఏర్పాటైన సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జీవన్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలలను సందర్శించి వసతులను పరిశీ లిస్తానని, విద్యార్థులు, అధ్యాపకుల సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొ న్నారు. కార్యక్రమంలో టీజీజేఎల్ఏ 475 అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొట్టాల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తినేని శ్రీనివాస్, స్టేట్ కౌన్సిలర్ శ్రీనివాస్, నాయ కులు శ్రీహరి, రమేశ్, నర్సింగం, శ్రీధర్, సునీత, సమీనా, శిల్ప పాల్గొన్నారు.

రెండిళ్లలో చోరీ

మల్యాల, జూన్ 15: మండలంలోని తాటిపల్లి గ్రామంలో తాళం వేసి ఉన్న రెండి ళ్లలో గుర్తు తెలియని దుండగులు చొరబడి బంగారం, వెండి నగలతో పాటు నగదు ఎత్తుకెళ్లినట్లు సీఐ నీలం రవి, ఎస్ఐ అబ్దుల్ రహీం తెలిపారు. సీఐ, ఎస్ఐ తెలిపిన వివ రాల ప్రకారం.. తాటిపల్లి గ్రామానికి చెందిన సిరిమల్ల రాజ్యలక్ష్మి శుక్రవారం సాయంత్రం ముత్యంపేటలోని పుట్టింటికి వెళ్లింది. శని వారం ఉదయం వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి, ఇంట్లోని వస్తువులన్నీ చిందర వందరగా పడి ఉన్నాయి. అలాగే, అదే గ్రామానికి చెందిన దాసరి లక్ష్మీనారాయణ ఇంట్లో అద్దెకు ఉంటున్న పిల్లి తిరుపతి ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లాడు. తిరిగి వచ్చి చూసే సరికి తాళం పగులగొట్టి ఉండడంతో పాటు ఇంట్లోని వస్తువులు చిందర వందరగా పడి ఉన్నాయి. పోలీసు లకు సమాచారం అందించడంతో డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో ఆధారాలు సేకరిం చారు. సిరిగిరి రాజ్యలక్ష్మి ఇంట్లో రూ. 7 వేల నగదు, 3.5 తులాల బంగారు ఆభరణాలు, పిల్లి తిరుపతి ఇంట్లో రూ. 70 వేల నగదు, తులం బంగారు ఆభరణాలు, 11 తులాల వెండి ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సీఐ, ఎస్ఐ తెలిపారు.

సమయపాలన పాటించాలి

జగిత్యాల రూరల్, జూన్ 15: అంగన్ వాడీ కేంద్రాల్లో టీచర్లు సమయపాలన పాటించాలని జిల్లా సంక్షేమాధికారి వాణిశ్రీ సూచించారు. జగిత్యాల పరిధిలోని అంగన్ వాడీ టీచర్లకు శనివారం స్థానిక ఎల్‌జీ గార్డె న్‌లో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ విద్య షెడ్యూల్ ప్రకారం అందించా లన్నారు. ప్రీ స్కూల్ పిల్లల హాజరు శాతం పెంచాలన్నారు. సీడీపీవో వీరలక్ష్మి, సూపర్ వైజర్లు జానకీ, కవితారాణి, పద్మావతి, స్వరూపారాణి, భాగ్యలక్ష్మి, లావణ్య, రాధ, శ్రీధర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా సంక్షేమాధికారి వాణిశ్రీ

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED
jobs Apply Now!
★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All
REAL ESTATE
★హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, కోదాడ పరిసర ప్రాంతాలలో స్థలాలు, పొలాలు, ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా & డెవలప్ చేసి ఇవ్వాలన్నా సంప్ర: 9133915599, 7995912999.
NT-16-All
CHANGE OF NAME
★By this deed I, VELAGANDULA JYOTHI W/O VELAGANDULA MURALI R/o H.No. 10-165, Dharmapuri Village & Mandal, Jagtial District, my Son VELAGANDULA HIMESH MADHAV (New Name) S/O VELAGANDULA MURALI, Age 12 Years Minor, lately Called VELAGANDULA MADHAV (Old Name) S/O VELAGANDULA MURALI, Solemnly declares:
NTK-319914
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్

కోరుట్ల, జూన్ 15: ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహె చ్‌వో శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణంలోని పీసీఎంఎస్ హాల్‌లో జమాతే ఇస్లామీ హిందూ సహకారంతో టీహబ్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత టీబీ నిర్ధా రణ, రక్త నమూన పరీక్షల శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రూ. 15 వేల విలువైన 134 రోగ నిర్ధారణ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నదన్నారు. దీర్ఘకాలిక వ్యాధు లతో బాధపడుతున్న వారు తరచూ రక్త పరీ క్షలు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అంతకుముందు 160 మందికి వైద్యులు రక్త పరీక్షలు నిర్వ హించారు. కార్యక్రమంలో వైద్యుడు అనిల్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్లు రఫీ, సమి యొద్దీన్, వైద్య సిబ్బంది మజీద్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్‌లో ప్రొటోకాల్ రగడ

- జగిత్యాల బల్దియాలో వివాదంగా మారిన కవర్ల పంపిణీ

వైస్ చైర్మన్‌తో వాగ్వాదం చేస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు

జగిత్యాల అర్బన్, జూన్ 15: జగిత్యాల బల్దియాలో ప్రొటోకాల్ వివాదం రాజు కుంది. ప్రొటోకాల్ పాటించకుండా కార్యక్ర మాన్ని నిర్వహించారంటూ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. బక్రీద్‌ను పురస్కరించుకొని చెత్తను పోగు చేసేందుకు గానూ మున్సిపల్ ఆధ్వర్యంలో ముస్లిం కుటుంబాలకు డిస్పో జబుల్ కవర్ల పంపిణీ కార్యక్రమాన్ని మున్సి పల్ కార్యాలయంలో శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా మున్సి పల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌కు వాట్సాప్ ద్వారా మెసేజ్ చేశారు. సమాచారం ఇచ్చిన ఐదు నిమిషాల్లోనే వచ్చేలోపే కవర్ల పంపిణీ కార్యక్రమాన్ని ముగించారని, కనీస మర్యాద పాటించలేదని వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ఆరోపించారు. మహిళా కౌన్సిలర్లు ఉన్నప్పటికీ వారిని పిలువకుండా వారి భర్తలు కార్యక్రమానికి ఎలా వస్తారని, కనీసం ప్రొటోకాల్‌ను కూడా పాటించడం లేదని మున్సిపల్ అధికారులు, పాలకవ ర్గంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కౌన్సిలర్లు వైస్ చైర్మన్ శ్రీనివాస్‌తో వాగ్వాదానికి దిగారు.

ఎస్ఐకి వినతి

కథలాపూర్, జూన్ 15: కోరుట్ల–వేము లవాడ రోడ్డుపై కథలాపూర్ మండలం కలి కోట గ్రామ శివారులో పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో చెక్‌పోస్టు ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు శనివారం ఎస్ఐ నవీన్ కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. బీజేపీ నాయకులు మల్యాల మారుతి, గండ్ర విజ య్‌రావు, కాసోజి ప్రతాప్, మల్యాల శ్రీధర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

వెల్గటూర్, జూన్ 15: వెల్గటూర్ మండల జేసీబీ యజమానుల నూతన కార్యవర్గాన్ని శనివారం కిషన్‌రావుపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్య క్షుడిగా గాజుల సుయన్, ఉపాధ్యక్షుడిగా బిడారి తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా బచ్చల కుమార్ ఎన్నికయ్యారు. గోపాల్, రాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మొక్క నాటుతున్న జిల్లా సెక్టోరల్ ఆఫీసర్ కొక్కుల రాజేశం

మేడిపల్లి, జూన్ 15: నాటిన మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా సెక్టోరల్ ఆఫీసర్ కొక్కుల రాజేశం పేర్కొ న్నారు. మేడిపల్లి మండలం దమ్మన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఆయన ఏకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్ థీమ్ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. పాఠశాల ఆవర ణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా సెక్టోరల్ ఆఫీసర్ కొక్కుల రాజేశం మాట్లాడుతూ, 7 రోజులపాటు జరిగే ఏకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్ థీమ్ కార్యక్రమాన్ని 7 సబ్ థీమ్‌లుగా విభజించి, విద్యార్థులంద రినీ ఏకో క్లబ్స్‌గా ఏర్పాటు చేసి కార్యక్ర మాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు లలిత, ఉపాధ్యా యులు రాజు, శేఖర్, మురళీకృష్ణ, శంకర్, సత్యనారాయణ, శివరామకృష్ణశాస్త్రి, శ్రీని వాస్, సాయి, గౌతం పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కొడిమ్యాల, జూన్ 15: వానకాలంలో ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ మెన్నేని స్వర్ణ లత సూచించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (విపత్తుల నివారణ చర్యలు) పై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టాలన్నారు. ఇంటి పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. నులిపురుగుల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు మాత్రలు వేయించాలన్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్ర మంలో ఎంపీడీవో ఇనుగొండ స్వరూప, వైద్యురాలు పరమేశ్వరి, ఏఈవో శ్రీనివాస్, ఇరిగేషన్ ఏఈ రాజేశ్ కన్నా, అమ్మ అదర్శ పాఠశాల ఏఈ దనూం జయ్, వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

బాధిత కుటుంబసభ్యులకు నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే సత్యం

కొడిమ్యాల, జూన్ 15: మండల కేంద్రానికి చెందిన మంచాల శ్రీనివాస్, రామకిష్టాపూర్ గ్రామానికి చెందిన బుసనవేని నాంపల్లి ఇటీవల మృతిచెం దారు. బాధిత కుటుంబ సభ్యులను శనివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడి పల్లి సత్యం పరామర్శించారు. ఇద్దరి కుటుంబాలకు రూ. 10 వేల చొప్పున నగదు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మేన్నేని స్వర్ణలత, సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, నాయకులు చిలువేరి నారాయణ గౌడ్, గడ్డం జీవన్‌రెడ్డి, రాఘవరెడ్డి, ప్రవీణ్, జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

హోమంలో పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు దంపతులు

మారుతీనగర్, జూన్ 15: పట్టణంలోని వెల్లుల్ల రోడ్‌లో గల వేంకటేశ్వర స్వామి ఆలయ పంచమ వార్షికోత్సవాలు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు మహజన్ నర్సింలు ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఆలయంలో శని వారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు–సరోజన దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, భక్తులు, శ్రీమన్నారాయణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేత

మల్లాపూర్, జూన్ 15: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యా ర్థులకు శనివారం ప్రిన్సిపాల్ అలీమొద్దీన్ పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలోఅధ్యాప కులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి నిధుల మంజూరు

కోరుట్ల రూరల్, జూన్ 15: మండలంలోని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేసినట్లు ఎంపీపీ తోట నారాయణ తెలిపారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఆయన 12 మంది ఎంపీటీసీలకు నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రా లను అందజేశారు. ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

జగిత్యాల రూరల్: మోరపెల్లిలో బాడిబాట ర్యాలీ తీస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు, గ్రామస్తులు

జగిత్యాల రూరల్, జూన్ 15: జగిత్యాల రూరల్ మండలం మోర పెల్లి గ్రామంలో శనివారం ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులతో కలిసి బడిబాట ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మైపాల్ రెడ్డి, ఉపా ధ్యాయులు బన్న, శ్రీనివాస్ మూర్తి, కార్యదర్శి రాజిరెడ్డి, గ్రామస్తులు గణేశ్, నర్సింహారెడ్డి, రాజిరెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి, జూన్ 16: మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో బడిబాట కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్లు మహేశ్వరి, సుభద్ర, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వానలు కురువాలని గ్రామ దేవతలకు జలాభిషేకం

మెట్‌పల్లి రూరల్, జూన్ 15: విస్తారంగా వర్షాలు కురిసి.. పాడిపం టలు సమృద్ధిగా పండాలని మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో గ్రామ దేవతలకు శనివారం గ్రామస్తులు జలాభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు చేసి, వర్షాలు సమృద్ధిగా కురిసేలా చూడాలని వేడుకున్నారు. ఆలయ సమీపంలో సామూహిక భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సాయిరెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీకాంత్, కోసగంటి నరేందర్, కోటగిరి గంగాచారి, సార్ల రాజేశ్, బంగారు మారుతి, నీలి రవి, నరేశ్, రాజేశ్, గంగారాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో దుడ్డె మృతి

పెగడపల్లి, జూన్ 15: మద్దులపల్లి గ్రామంలో శెవల్ల రాజేశంకు చెందిన దుడ్డె శనివారం విద్యుదాఘాతంతో మృతి చెందింది. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని రాజేశం కోరారు.

అర్హులందరికీ పథకాలు అందేలా చూడాలి

జగిత్యాల, జూన్ 15: రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు కృషి చేయాలని డీఆర్డీవో సంపత్ రావు సూచించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా సమాఖ్య కార్యాలయంలో ఐకేపీ ఏపీఎంలు, సీసీలు, మండల సమాఖ్య అధ్యక్షు రాళ్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశా లల విద్యార్థులకు సకాలంలో యూనిఫాం కుట్టి అందజేసిన మహిళా సంఘాల సభ్యులకు, ఇందుకు కృషి చేసిన ఐకేపీ డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, వీవోఏలను అభినందించారు. సమావేశంలో ఏపీడీ చరణ్ దాస్, డీపీఎంలు మానిక్ రెడ్డి, విజయ లక్ష్మి, వెంకటేశ్, మల్లేశ్, జిల్లా సమాఖ్య సభ్యులు, ఏపీఎంలు, డీఎంజీలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఈద్గా వద్ద ఏర్పాట్లు

మెట్‌పల్లి, జూన్ 15: బక్రీద్ పండుగ నేపథ్యంలో మున్సిపల్ చైర్‌ప ర్సన్ రాణవేని సుజాత ఆదేశాల మేరకు శనివారం వెంకట్రావుపేట సమీ పంలోని ఈద్గా వద్ద కమిషనర్ మోహన్ పర్యవేక్షణలో ఏర్పాట్లు చేప ట్టారు. ప్రార్థన స్థలాన్ని పారిశుద్ధ్య కార్మికులు నీటితో శుభ్రం చేశారు. మైదాన ప్రాంతంలో చెత్తాచెదారం తొలగించారు. కార్యక్రమంలో ఇన్ చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, సిబ్బంది ముజీబ్ పాల్గొన్నారు.

ఈద్గా వద్ద శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులు

డీఈవోకు వినతి

జగిత్యాల, జూన్ 15: ప్రభుత్వ పాఠశా లల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించా లని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి జగన్మో హన్‌కు శనివారం వినతి పత్రం అందజే శారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్, ఉపాధ్యక్షుడు మేకల సంజయ్, జిల్లా సహాయ కార్యదర్శి నాగ రాజు, నాయకులు రాహుల్, మచ్చ నితిన్, తోట రాజేశ్, తరుణ్, సతీశ్, ప్రేమ్, శ్రీని వాస్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించాలి

జగిత్యాల, జూన్ 15: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి బకాయి వేత నాలు తక్షణమే చెల్లించాలని గ్రామ పంచా యతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారికి శని వారం వినతిపత్రం అందజేశారు. కార్యక్ర మంలో సంఘం నాయకులు పులి మల్లేశం, రాజేందర్, సత్తయ్య, దేవయ్య, కొండయ్య, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘటనా స్థలం పరిశీలన

సారంగాపూర్, జూన్ 15: బీర్‌పూర్ శివా రులోని రోళ్లవాగు ప్రాజెక్ట్ కట్ట కింద శుక్ర వారం సాయంత్రం సగం వరకు కాలిన మృతదేహం లభ్యంకాగా, ఘటనా స్థలాన్ని శనివారం పోలీసులు జాగిలాలతో పరిశీలిం చారు. డీఎస్పీ రఘుచందర్, జగిత్యాల రూరల్ సీఐ ఆరీఫ్ అలీఖాన్, సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరిం చారు. వ్యక్తి మృతదేహం కాలిపోయి ఉందని, ఆత్మహత్యనా, హత్యనా అనే కోణంలో విచారణ చేపడుతున్నారు.

దాడి కేసులో నిందితుల అరెస్టు

వెల్గటూర్, జూన్ 15: కప్పరావుపేటలో తండ్రి, కొడుకులు గాజుల లచ్చయ్య, రాకే శ్‌పై దాడి చేసిన ఘటనలో పరారీలో ఉన్న నిందితులు బైరం తరుణ్, భైరం కరుణ్, పానుగంటి మధుకర్‌ను శనివారం అరెస్టు చేసి ధర్మపురి మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరు చగా, 14 రోజుల విధించినట్లు వెల్గటూర్ ఎస్ఐ ఉమాసాగర్ తెలిపారు. ముగ్గురు నిందితులను కరీంనగర్ జైలుకు తరలించి నట్లు పేర్కొన్నారు.

విద్యార్థికి సత్కారం

కథలాపూర్, జూన్ 15: మండలంలోని భూషణరావుపేట జడ్పీ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న కూన శ్రీహిత జాతీయ స్కాలర్‌షిప్‌కు ఎంపిక కాగా, శనివారం ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు సన్మా నించారు. శ్రీహితకు ఏడాదికి రూ. 12 వేల చొప్పున నాలుగేళ్ల పాటు స్కాలర్‌షిప్ వస్తుం దని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. కార్యక్ర మంలో ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, పాఠశాల విద్యా కమిటీ చైర్‌పర్సన్ తిరుప తమ్మ, హెచ్ఎం రాజయ్య, ఉపాధ్యా యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్వోసీ అందజేత


ఎల్వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, జూన్ 15: జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామానికి చెందిన దాసరి నర్సయ్య అనారోగ్యంతో బాధపడుతు న్నాడు. చల్‌గల్ బీఆర్ఎస్ నాయకులు నర్సయ్య ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా రూ. 75 వేల ఎల్వోసీ మంజూరు చేయించారు. నర్సయ్య కుటుంబ సభ్యులకు శనివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎల్వోసీ అందజేశారు. బీఆర్ఎస్ నాయ కుడు చందు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం పైనుంచి పడి వ్యక్తి మృతి

మేడిపల్లి, జూన్ 15: మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామానికి చె